

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శుక్రవారం 20, జూన్ 2025 పేజీలు - 8


# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులా పరిగెడుతున్నాయి

## - ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





మోతె, మేజర్‌న్యూస్ : విభళాపురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్థిక సమస్యలు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నేరవెర్చాలని ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు చొప్పున కేటాయించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లు మంజూరు చెసామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లు లేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తుందని, ఇది నిరంతర ప్రక్రియన్నారు. విభళాపురం గ్రామంలో 146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని మిగిలిన వారు కూడా వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్‌లతో కలిపి 400-600 చదరపు అడుగుల్లో నిర్మించాలని పేర్కొన్నారు. బేస్మెంట్ పూర్తి అవ్వగానే లక్ష, స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపాయలతో కలిపి మొత్తం 5 లక్షలను నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్‌లో డబ్బులు పడనున్నాయని మంత్రి చెప్పారు. జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గోడలు పూర్తి అయిన ఇండ్లను మంత్రి పరిశీలించి రెండు విడతలలో రెండు లక్షలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఒక లక్ష వచ్చాయని లబ్ధిదారులు మంత్రికి తెలపగా మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని సోమవారం లోపు మంజూరు అవుతాయాని అధికారులు మంత్రికి వివరించారు. బెస్ మెంట్ పూర్తి అయినా మాద బిక్షమామ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని తెలిపారు. అలాగే స్లాబ్ పూర్తి అయినా పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4 లక్షలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని సంతోషంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక నాణ్యతతో సరఫరా చేయాలని ఇసుకను దుర్వినియోగం చేయకూడదని సూచించారు. గత పాలకులు పదేండ్లు ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వకుండా కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకొని పదేండ్ల కాలంలో 8.19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే మీరు ఎన్నుకున్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రతి నెల అసలు కొంచెం వడ్డీ కలిపి 6500 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు. గత పాలకులు అహంకారంతో ధరణి పేరుతొ సామాన్య రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు వారిని, ధరణిని బంగాళఖాతంలో కలిపారని అన్నారు. ధరణి అనే దరిద్రాన్ని తొలిగించుకొని భూ భారతి చట్టం 2025 రైతులకి చుట్టంగా, భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభించేలా నిపుణులు,అధికారులు, ప్రజల సూచనలతో రూపొందించటం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సుల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులే ప్రజల వద్దకి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 20 వరకు వస్తున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి సమస్యకి పరిష్కారం చూపటం జరుగుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్థివోలు, తహసీల్దార్లు కూడ రైతు కుటుంబాల నుండి వచ్చినవారు ఉన్నారని గుర్తు చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలోపరిశీలించి రైతులు ఇబ్బంది మిగతా 2లో

పాఠశాలల పరిశుభ్రత పై...

# ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

పాఠశాలల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె పాఠశాలల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు, తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడం, అలాగే వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా పాఠశాలల్లో పరిశుభ్రత లోపం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో పరిశుభ్రత లోపం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల గదులు, ఆవరణ, వంటగది, టాయ్‌లెట్లు అన్ని శుభ్రంగా ఉంచాలని, పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, ఎక్కడైనా వాననీరు నిలిచి ఉండేందుకు ఆస్కారం ఉంటే గుర్తించి తక్షణమే సులభంగా వాన నీరు వెళ్లే మార్గం చేయాలని, అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, మురుగు నీరు సులభంగా మురికి కాలువలోకి వెళ్లేలా చూడాలని చెప్పారు. విద్యార్థులు పాము, తేలు కాటుకు గురికాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్‌తో పాటు, గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. రెండు వారాలలో వీటన్నింటిని పూర్తి చేయాలని అన్నారు. కేవలం విద్యాశాఖ ద్వారా మాత్రమే ఈ పనులన్నీ చేయడం కష్టమని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వీటి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. పాఠశాలల పరిశుభ్రత విషయమై మండల ప్రత్యేక అధికారులు తక్షణమే వారి పరిధిలో సమావేశాలు నిర్వహించాలని, అలాగే అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, ఎక్కడైనా వర్షం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నా లేదా పాము, తేలు కాటు వంటివాటికి గురైతే సంబంధిత ఎంఎస్ఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులకు షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు పాఠశాలలు, హాస్టళ్లలో బస చేయాలని,

సైబర్ నేరాల పై ఫిర్యాదులు అందిన వెంటనే...

# సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి

## అడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ






*నల్గొండ జిల్లా బ్యూరో*

జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్‌కు సైబర్ నేరాల పట్ల శిక్షణ గురువారం నిర్వహించారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు 1930కు గాని NCRP portal (www.cyber-crime.gov.inలో తక్షణమే నమోదు చేయవలను. మారుతున్న కాలానుగుణంగా సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని ఉపయోగించి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్‌కి జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నారు తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకునే చర్యలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, మెసేజ్‌లు క్లిక్ చేయకూడని, నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారు. అంతే కాకుండా వైద్య సహాయం, పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారు అని అన్నారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్‌లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ యొక్క డేటా మొత్తం తమ అధీనంలోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాబట్టి ఎవరు అలాంటి యాప్‌లను డౌన్లోడ్చేయకూడదు అన్నారు. ఈ మద్య కాలంలో మోసపూరితమైన ఆన్‌లైన్‌యాప్‌లలో అధిక వడ్డీ ఆశా చూపి, మిగతా 2లో

# బీసీ రిజర్వేషన్ పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేయాలి



మునగాల, మేజర్‌న్యూస్ : బీసీలకు 42 శాతంకు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా పత్రికా ప్రకటనలో గురువారం అన్నారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో పొనుగోటి రంగా మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తానంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమ చేపడతాం అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుందనీ, 42 శాతంకు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. వాస్తవంగా దాదాపు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ, 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-26 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చిందన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

పడకుండా పారదర్శకంగా చట్టం అమలుచేయాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజల కొరకు సంక్షేమ పనులు ఒక్కోకిటి అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతుందన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు వైద్య సేవలు, సన్న బియ్యం పంపిణి, సన్న వడ్లకి 500 బోనస్, 40 శాతం డైట్ ఛార్జిల పెంపు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జిల పెంపు, 200 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా కింద సాగుకి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12,000 చొప్పున 4 లేదా 5 రోజులలో అందరికి అకౌంట్‌లో పడతాయని తెలిపారు. ప్రజలందరూ మంచిని మంచిగా తీసుకోవాలని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వాన్నికి ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉండాలని కోరారు. కోదాడ శాసనసభ్యురాలు యన్. ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారీగా విభళాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చాలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నేడు సుమారుగా ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది ఇంటి లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజలందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ఆర్డీవో వేణు మాధవ రావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, హౌసింగ్ ఏఈ నాగరత్నమ్మ, కార్యదర్శి సురేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, ఏం గురువారెడ్డి, మాజి జెడ్పిటిసిలు పి.పుల్లారావు ,మాతృనాయక్, మాజీ ఎంపీపి ఆశ శ్రీకాంత్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు అరవపల్లి గణేశ్ మండల నాయకులు సామ చిన్న వెంకటరెడ్డి, పులి ఈదయ గౌడ్, గుండ్ల లక్ష్మారెడ్డి, యం.వెంకటేశ్వర్లు, దోసపాటి చిరంజీవి, రామాచారి, సంజీవ, కే.శ్రీను, సత్యం, బాలకృష్ణ,నవీన్ యాదవ్, అధికారులు, సిబ్బంది, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# స్పోర్ట్సుస్కూల్ సెలెక్షన్స్‌కు విద్యార్థులకు ఎంపిక పోటీలు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః స్పోర్స్ స్కూల్‌లో నాల్గవ తరగతిలో ప్రవేశంలో భాగంగా గురువారం పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మండల స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు.ఎంపిక పోటీలను ఎంఈవో సైదానాయక్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం జానీ, పీడీలు రవి, సుధీర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మైసయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆలేరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం బిల్య నాయక్ తండ గ్రామంలో మన ప్రియతమ నేత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తి అయిన సందర్భంగా వికసిత్ భారత్ అమృతకాలం రచ్చబండ సభ ఈ కార్యక్రమానికి జిల్లా ప్రముఖ నాయకులు, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పడాల శ్రీనివాస్ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి బానోత్ నరేందర్ నాయక్‌ల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నందున నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక లక్ష ఇండ్లను తెలంగాణకు కేంద్రం మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి రెండు లక్షల 75 వేలు కేటాయించిందని వాటినే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళే ఇచ్చినట్టు ప్రగల్భాలు పలుకుతున్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో గ్రామ సభలు నిర్వహించి అసలైన అర్హులకు ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గిరిజనుల కోసం నరేంద్ర మోడీ దేశంలో సుపరిపాలన ఆర్థిక సంస్కరణలు విద్యారంగ అభివృద్ధి డిజిటల్ ఇండియా గిరిజన అభ్యున్నత కోసం అనేక పథకాలు దేశంలో అనేక సంస్కరణల ద్వారా జిల్లాల్లో తండాల్లో గూడాల్లో పేద వర్గాలకు ఇండ్లు ఫసల్ బీమా యోజన పియం కిసాన్ యోజన సమ్మక్క సారల గిరిజన యూనివర్సిటీ ఉజ్వల 14-15 ఫైనాన్స్ ద్వారా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. యాదాద్రి జిల్లాలో గిరిజన యూనివర్సిటీని నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ గిరిజనులో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని, అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజల పై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే ప్రభుత్వానికి నివేదికలు పంపించి వారి ఆర్థిక స్తోమత కోసం సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెలిగే శ్రీనివాస్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తారియ్య నాయక్, బొమ్మలరామారం మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు బానోత్ శత్రు నాయక్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రమేష్ నాయక్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు రామ్ నాయక్, నాయకులు బానోత్ శ్రీకాంత్ నాయక్, వాంకుడోత్ సాయి కుమార్ నాయక్, అశోక్ నాయక్, గణేష్ నాయక్, దేవ్‌సింగ్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన నిఖిల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలను నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి అధ్యక్షతన మండలంలోని గూడూరు గ్రామంలో గల ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు అరిగే శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి తంతరపల్లి ప్రదీప్ గౌడ్, మారబోయిన వర్మ,దేశం విజయ్ గౌడ్, బీబీనగర్ పట్టణ అధ్యక్షులు ఉప్పలాంచి శ్రీకాంత్, మాజీ ఉపాధ్యక్షులు పంజాల సదానంద్ గౌడ్, పృధ్వీ, తొర్పునూరి మున్నా, చందు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంట్ల లీలాదేవికి నివాళులర్పించిన ఎంపీ చామల



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట్ల లక్ష్మారెడ్డి సతీమణి లీలాదేవి ఇటీవల మరణించగా గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్న మల్లయ్య యాదవ్, నీలకంఠం లింగస్వామి, అజిత్ రెడ్డి, ఏర్పుల నరసింహా, గంటల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

మహిళాధికారులు బాలికల పాఠశాలల్లో బస చేయాలని, పాఠశాల పరిశుభ్రతలో ఎంపీడీవోలు తప్పనిసరిగా భాగస్వాములు కావాలని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడా పాడైపోయిన బియ్యం, కూరగాయలతో భోజనాన్ని తయారు చేయవద్దని, వంటగదిని శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఎక్కడైనా పారిశుధ్య సమస్య తలెత్తినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలలోని అన్ని మూత్రశాలలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఎమ్ఎస్‌వోలు, ఇతర అధికారులు, ఈ టెలీ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుబడికి రెట్టిపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు చాలా నమోదు అవుతున్నాయి అని, జిల్లా ప్రజలు ఇలాంటి అన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ NCRP portal www.cyber-crime.gov.inలో పిర్యాదు చేయగలరని అన్నారు.

# నూతనంగా ఏకగ్రీవంగా చైర్మన్, డైరెక్టర్లు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామంలో మదర్ డైరీ పాల ఉత్పత్తుల సహకార సంఘంలో నూతనంగా ఏకాగ్రీవంగా చైర్మన్, ఇద్దరు డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్:- మోటె శంకర్‌ను డైరెక్టర్లు 1.కల్లేపల్లి శ్రీనివాస్ 2.దొంతి మల్లమ్మ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందుకు గాను బలపరిచిన మాజీ చైర్మన్ బూషే శ్రీశైలం, డైరెక్టర్లు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, బుడిగే బిక్షపతి, వేముల గణేష్, ఎర్ర జాంగిర్, పులపాక అరుణ, గజం బాల్ నర్సయ్య లు ఇందులో పాల్గొని విజయవంతం చేసినారు.



# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

## – మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

*భువనగిరి జిల్లా బ్యూరో*



భువనగిరి పట్టణ 23వ వార్డులో ఇందిరానగర్ అరుంధతి యూత్ కమిటీ హాల్ వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ను స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కుక్కదువు సోమయ్య ,స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని బస్తి ప్రజలకు డాక్టర్లు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను టెస్టులను, మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ మరి ముఖ్యంగా పేద ప్రజలు అనారోగ్యాల గురైతే ప్రైవేట్ ఆసుపత్రిలలోకి వెళ్లి వైద్యం చేయించుకోలేని దుస్థితిలో ఉన్నవారికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో అనేక రకాల నూతన మౌలిక వసతులు కల్పిస్తూ టెస్టులు గాని ఎక్స్రేలు గాని సిటీ స్కానింగ్ గాని డయాలసిస్ గాని అందుబాటులో డాక్టర్లను ఉంచి మంచి వైద్యం అందించడంతోపాటు మాత్రాలను కూడా అందించడం జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ వారు పేద ప్రజల కోసం ప్రత్యేకంగా బస్తీలలో, స్లం ఏరియాలలో పేద రోగులకు వయోవృద్ధులకు మంచి వైద్యం అందించాలని స్థానిక నాయకుల సహకారంతో బస్తీలలోనే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ఇక్కడనే బిపి, షుగర్, టిబి టెస్టులు చేయడం మరి ముఖ్యంగా మంచి డాక్టర్లతో వైద్యం అందించడం వెంటనే మాత్రలు అందించడం హార్చనీయమన్నారు. ఈమెడికల్ క్యాంపును ఏర్పాటు చేసిన స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్‌కి మరి ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ పట్టణంలో మరిన్ని కాలనీలలో స్లమ్ ఏరియాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని మీకు కావాల్సిన మౌలిక వసతులు మేం కల్పిస్తామని అన్నారు.

## సోషల్ మీడియాలో తన పై అవాస్తవాలు ప్రచారం చేసిన వారి పై

# పోలీసులకు ఫిర్యాదు చేసిన అతహర్




*భువనగిరి జిల్లా బ్యూరో*

తనపై సోషల్ మీడియాలో రాజకీయ కుట్రతో అవాస్తవాలు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మహమ్మద్ అతహర్ భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అతహర్ మాట్లాడుతూ నేను రాజకీయ నేపథ్యం ఉన్న వ్యక్తినని, గతంలో నా యొక్క ఫార్మా కంపెనీ (జాన్స్ ఫార్మా)కు సంబందించిన చెక్ బౌన్స్ ప్రయివేట్ కేసు ఉండెనని అది ప్రస్తుతం కోర్టులో కొట్టివేయబడినది దానిని ఫోర్జరీ కేసుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు మెసేజ్‌లు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు ఇది నా వ్యక్తగత విషయం అని ప్రతీ ఒక్క మనిషి కి వ్యాపారపరంగా లావాదేవీల విషయాలు ఉండడం సహజమేనని దానిని ఇటీవల కొంతమంది బిఆర్ఎస్, బీజేపీ నాయకులు తనపై అనవసరంగా, కావాలని అపప్రచారం చేసారని వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా లో తనపై తప్పుడు వార్తలు, అసత్య విషయాలు ప్రసారం చేస్తూ, తనకు పేరు చెడేలా ప్రచారం చేసారని అన్నారు. కావున వారిపై చట్టపరపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని కోరడం జరిగిందని తెలిపారు.

# నలుగురు దొంగల అరెస్టు..

## వీరిలో ఇద్దరు మైనర్లు..

## ఒంటరిగా వాహనంపై వెళ్ళే మహిళలు, వృద్ధులు టార్గెట్..

## తాళం వేసి ఉన్న ఇండ్లే వీళ్ళ టార్గెట్

## జిల్లా ఎస్పీ నరసింహా





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః తాళం వేసి ఉన్న ఇండ్లని టార్గెట్ చేసి ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి ఆభరణములు దొంగలించుకు వెళ్తున్న నలుగురు దొంగలను కోదాడ పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. హుజూర్‌నగర్ ప్రస్తుతం కోదాడలో నివాసం ఉంటున్న (ఏ1) ఇటికాల ఫణిచంద్ (19), వృత్తి కూలీపని, (ఏ2) చేకూరి నాగేంద్రబాబు (25), (ఏ3, ఏ4) మైనరు బాలురు (ఇద్దరు) వీరు తాళాలు వేసిన ఇండ్లతోపాటు ఒంటరిగా ఉన్న వృద్ధులను, ఒంటరిగా వాహనంపై ప్రయాణిస్తున్న మహిళలను టార్గెట్ చేసి మహిళలపై గల బంగారు ఆభరణాలు లాక్కొని చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతున్నారని వివరించారు. గత నెలలో కోదాడ పట్టణంలో, మునగాల పరిధిలో ఒంటరిగా ఉన్న మహిళల వద్ద చైన్‌స్నాచింగ్‌కు పాల్పడ్డారన్నారు. కోదాడ ఇన్‌స్పెక్టర్, మునగాల ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో కేసులు ధర్యాప్తు చేసినట్లు తెలిపారు. నింధితులు ఖరీదైన కెటిఎం బైక్‌పై చేసినట్లు గుర్తించామన్నారు. దొంగతనాలకు పాల్పడిన సొమ్మును, ఆభరణాలను వాటాలుగా పంచుకొని అమ్ముకొనుటకు గాను ఏ1 కోదాడ పట్టణంలోని ఏ2 నాగేంద్రబాబు ఇంటికి రాగా నమ్మదగిన సమాచారంపై కోదాడ పట్టణ పోలీసులు వారిని పట్టుకొని విచారించగా మొత్తం 7 కేసుల్లో 11 లక్షల విలువ గల 8 తులాల బంగారం, వెండి, ఖరీదైన కెటిఎమ్ బైక్, 60వేల విలువ గల మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నింధితుడు ఏ1 ఫణిచంద్ మద్యానికి బానిసై, జలసాలకు అలవాటు పడి మిత్రులతో కలిసి దొంగతనాలు చేశారని చెప్పారు. ఏ1పై కోదాడ టౌన్, హుజూర్‌నగర్, చౌటుప్పల్, అనంతగిరి, నేలకొండపల్లి, మునగాల, చిలుకూరు, వేములపల్లి, నిడమనూరు పోలీసు స్టేషన్ల పరిధులలో దొంగతనం కేసులు నమోదై పలుసార్లు జైలుకు వెళ్ళినట్లు చెప్పారు. కేసును చేదించటంలో చాకచక్యంగా వ్యవహరించిన కోదాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె శివశంకర్, ఎస్సై బి సుధీర్ కుమార్, ఏఎస్సై బి హనుమ నాయక్, హెచ్‌సి లు బి శ్రీనివాస్, కరుణాకర్, కృష్ణ, పిసిలు యల్లారెడ్డి, కొండలు, సతీష్, పర్యవేక్షణ చేసిన కోదాడ డిఎస్పీ యం శ్రీధర్ రెడ్డిలను ఎస్పీ అభినందించి రివార్డ్స్ ప్రకటించారు. ఈ సమావేశంలో కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# డ్రైవర్ అజాగ్రత్తకు జరిమాన, జైలు శిక్ష

నిడమనూరు, మేజర్‌న్యూస్ : నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపిన డ్రైవర్‌కు నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం శిక్ష ఖరారయ్యింది. కోర్టు లైసెన్ అధికారి వివరాల ప్రకారం 2017 జనవరి 14వ తేదీన రామ్ పిచ్చయ్య(60) ముకుందాపురం ప్రధాన రహదారి దాటుతుండగా కనేకల్ నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ గుద్దడంతో తీవ్ర గాయాల పాలైన పిచ్చయ్య అక్కడికక్కడే మరణించాడు. లారీని ఆజాగ్రత్తగా నడిపిన మిర్యాలగూడ పరిధిలోని బంగారుగడ్డకు చెందిన పోరెడ్డి వెంకట్ రెడ్డి పై పిచ్చయ్య వదిన రామ్ లింగమ్మ చేసిన ఫిర్యాదుతో అప్పటి ఎస్సై యాదయ్య కేసు నమోదు చేశారు. అట్టి కేసు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారించిన అనంతరం జడ్జి టి.స్వప్న నిందితునికి ఐదు వేల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష ఖరారు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఎమ్.సాధన తన వాదనలు వినిపించారు. కోర్టు కానిస్టేబుల్ నవీన్, లైసన్ అధికారి అలి అహ్మద్ కోర్టుకు సహకరించారు.

# బిజెపి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రచ్చబండ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీ నగర్, యాదగిరిపల్లిలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పాశం భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎన్నో పథకాలను దారి మళ్ళిస్తూ అవినీతికి పాల్పడుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను సరిగా అమలు చేయకపోగా కేంద్రం ఇస్తున్న ఇళ్లను మా పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటు తెలంగాణకు రెండు లక్షల ఇల్లు మంజూరు చేసిన ఘనత బిజెపి ది ఈరోజు కేవలం 60 గజాల ప్రదేశం లోనే కట్టాలని ఎందుకు లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ లోన్లు ఇస్తామని యువతకు ఆశపెట్టి అర్ధాంతరంగాపేసింది ,ప్రభుత్వం ఇంతవరకు ఒక్క కొత్త పింఛన్ కూడా ఇవ్వకపోగా పెన్షన్ డబ్బులు కూడా ఆలస్యం చేస్తుంది. ప్రతి మహిళకు నెలకి 2500 ఇస్తాం స్కూటీ ఇస్తాం అని అబద్ధపు హామీలు లు ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమై ఒక్క అడుగు ముందుకు వేయకపోగా ప్రతిపక్షాలను నిందిస్తుంది. అయితే అందాల్సిన లబ్ధిదారులకు పథకాలు అందనీయకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తల కోసమే ఈ పథకాలు అన్నట్టు వ్యవహరిస్తుంది. ఈ పథకాలు పొందాలంటే కాంగ్రెస్ కండువా కప్పుకోవాలా అని విమర్శించారు. మోడీ వచ్చిన 11 సంవత్సరాల్లో 80 కోట్లకు పైగా లబ్ధిదారులకు ఉచిత రేషన్ ఇవ్వడం జరిగింది. 15 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు హర్గర్ జల్ యోజన ద్వారా నల్ల కలెక్షన్లు ఇవ్వడం జరిగింది. కింద అమృత్ స్కీమ్ కింద యాదగిరిగుట్ట మున్సిపల్ కి 37 కోట్లు సాంక్షన్ చేసిన కూడా పనులను నత్తనడకన సాగుతున్నాయి. 68 లక్షల వీధి వ్యాపారులకు పూచికత్తులేని రుణాలు ఇవ్వడం జరిగింది. ఇవేవీ చేతగానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు బీజేపీ మీద ఏడవడం అలవాటైపోయింది. వివిధ వార్డుల్లో పథకాల కు అర్హులు అయినటువంటి లబ్ధిదారుల యొక్క వినతి పత్రాలు తీసుకొని మున్సిపల్ కమిషనర్ కి అందజేయడం జరుగుతుంది. పథకాలు ప్రచారం ఎక్కువ అయింది. కానీ పని జరగడం లేదు పథకాలను ప్రచారం చేస్తూ నిజమైన లబ్ధిదారులకు విస్మరిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ కుమార్ ,జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమౌళి ,ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్ ,మందోజి నరేష్ ,పట్టణ ఉపాధ్యక్షులు గౌలికర్ జవహర్, కార్యదర్శి ఆవుల సత్యనారాయణ ,ఆలేటి కర్ణ ,పలుగుల సురేష్, కోశాధికారి మిట్ట వీరేశం ,సీనియర్ నాయకులు బందారపు మల్లేష్ గౌడ్, జానకిరామ్, రంగ సత్యం ,బోడ బుచ్చిబాబు ,గాదె వంశీ ,సుధా గాని శివ ,బరిగే ఉమా మహేష్, ఆకుల దేవేందర్ ,వాల్మీకి అజయ్ ,సంద ప్రవీణ్ ,కాలూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రామ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో గురువారము చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు ఈసీసీఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు.మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలు పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేముల సుమన్ గౌడ్, అంగన్వాడి టీచర్ శివరాణి సంతోష తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పై దళారుల దందా....?

**- అప్రూవల్ అయిందని అమాయక ప్రజలను సొమ్ముచేసుకుంటున్న దళారులు..!**

**- రెవెన్యూ అధికారుల పేరు చెప్పి వసూలు...!**

**- రెవెన్యూ అధికారుల పై బురద పూసే ప్రయత్నమా...!**

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల మంజూరు విషయంలో దళారుల చేతివాటం మండలంలో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్నట్లు విశ్వసనీయం సమాచారం. గత 10 సంవత్సరాలుగా అర్హులైన నిరుపేదలు రేషన్ కార్డు లేక అవస్థలు పడుతున్నారని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నూతన రేషన్ కార్డుల మంజూరికి చర్యలు ప్రారంభించింది.ఇదే అదునుగా భావించిన దళారులు అమాయక ప్రజలను సొమ్ముచేసుకుంటున్న సంఘటన మండలంలోని చీకటి మామిడిలో గురువారం ఒకరిద్దరు దళారులు ఒప్పందం కుదుర్చుకున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.మీకు రేషన్ కార్డు అప్రూవల్ అయింది రెవెన్యూ అధికారులకి రూ.5 నుంచి 10 వేలు అడుగుతున్నారని ఇస్తే కార్డు వస్తుంది అని మభ్యపెడుతున్నారని బయటికి చెప్పుకోలేక మదనపడుతున్నట్లు తెలుస్తుంది. వసూలు పాల్పడుతున్న ఒకరిద్దరు దళారీలు రెవెన్యూ అధికారులు పేరు చెప్పుకొని వసూలు చేయడం ఎంత వరకు సమంజసమని కొంత మంది లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన నిరుపేదలు మీ సేవలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే రెవెన్యూ అధికారులు పరిశీలన చేసి అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను జిల్లా అధికారులకు పంపిస్తారు.తదనుకునంగా నూతన రేషన్ కార్డు మంజూరు అవుతుంది.వాస్తవానికి రెవెన్యూ అధికారులు రేషన్ కార్డు మంజూరు విషయంలో ఎక్కడ కూడా డబ్బులు తీసుకునే దాఖలాలు లేవు. అనవసరంగా దళారీలు మాత్రం వారి పేరు చెప్తూ వసూలుకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.ఏది ఏమైనా రాష్ట్ర ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో దళారీలను అరికట్టకోతే మాత్రం ఇంకా రెచ్చిపోయే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ ద్వారా సన్న బియ్యం ఇస్తూ రేషన్ కార్డు కలిగిన నిరుపేదలకు కడుపు నిండా భోజనం పెడుతుంది. రేషన్ కార్డు లేని నిరుపేదలకు కూడా నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తుంది...కానీ దళారులు మాత్రం రెవెన్యూ అధికారులు పేరుతో దందా చేయడం గమనార్హం.

### మిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీ

## తెలంగాణ రాష్ట్రంలో 2026 నాటికి ముందుండాలి

### శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని సంవత్సరాలుగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కృత నిశ్చయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి ఎప్పటికప్పుడు సంబంధిత మున్సిపాలిటీ ఉన్నతాధికారులతో పాటుగా సిబ్బందితో సమన్వయం చేస్తూ అనేక చర్చల ద్వారా పురోగతిపై పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన తగు చర్యలు తీసుకుంటూ తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధి సిబ్బందిపై మందలిస్తూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వాల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని అలాగే నిధులు కూడా సక్రమైన పద్ధతిలో ఉపయోగించకుండా పక్కదారి పట్టాయని దాని మూలంగా ఏ కొద్దీపాటి చిన్న వర్షం పడిన మురుగునీరు రోడ్ల మీదకు వచ్చి పట్టణ వాసులతోపాటుగా ప్రజానీకానికి అనేక సమస్యలతో కూడిన ఆటంకాలు ఎదురవుతున్నాయని తెలియజేస్తూ గతంలో పలుమార్లు తెలియజేయడం జరిగింది.స్థానిక శాసనసభ్యులు మిర్యాలగూడ పట్టణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలనే ఆదేశాలను మున్సిపాలిటీ సిబ్బంది దానికి అనుగుణంగా పురోగతి పనులపై శ్రద్ధ చూపించడం మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నాయని 2026వ సంవత్సరం నాటికి పరిశుభ్రతలో మిర్యాలగూడ పట్టణం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉండాలని తీసుకున్న నిర్ణయానికి దానికి అనుగుణంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల పనితీరుపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉత్తమ పనితీరు కనబరిచిన సంబంధిత పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక శాసనసభ్యులు నుండి ప్రోత్సాహం అందించడం పట్ల సంబంధిత మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ కార్మిక సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణ యుగం

### మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

### బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన దేశ ప్రజలందరికీ స్వర్ణ యుగమని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గాదారి పుల్లారావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ దిమ్మె జండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సంకల్ప సభలో పాల్గొని మాట్లాడారు. భాజపా ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజలందరికీ వివరించాలన్నారు. మోదీ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాదరి పుల్లారావు, నూనె సులోచన, బిజెపి సీనియర్ నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, మల్లెబోయిన వెంకటేష్ బాబు, ఓరుగంటి పురుషోత్తం, జల్లా జనార్దన్, యరగాని కళావతి, భూమా శ్రీనివాస్, యరగాని రాధాకృష్ణ, జాబిశెట్టి పూర్ణయ్య, బీముడు, రవికుమార్ యాదవ్, లింగారెడ్డి, రవి, కాషయ్య, బంగారయ్య శెట్టి కిరణ్ గ్రామంలోని బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా వీడ్కోలు సంబురాలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ విభాగం, కంప్యూటర్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థినులు, ఇంజనీరింగ్ పూర్తి చేసుకుంటున్న చివరి సంవత్సరం విద్యార్థి నులకు గురువారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత విద్యలు పూర్తి చేసి, తాము కోరుకున్న ఉద్యోగాలు సాధించి, కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి, జీవితంలో స్థిరపడాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ విద్యార్థి నులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు మాట్లాడుతూ విద్యార్థినులు లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, జనార్దన్, శివాజీ, స్రవంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

### రైతు భరోసా కింద జిల్లాలో

## 4 లక్షల 75 వేల మంది రైతుల ఖాతాల్లో 516 కోట్లు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్గొండ జిల్లాలో గురువారం నాటికి రైతు భరోసా కింద జిల్లాలోని 4 లక్షల 75 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 516 కోట్ల రూపాయలు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కింద నల్గొండ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా నిధులు వచ్చాయని, మొత్తం 5 లక్షల 65 వేల 803 మంది రైతులకు 738 కోట్ల 67 లక్షల 60 వేల రూపాయలు వచ్చినట్లు ఆమె తెలిపారు. రైతు భరోసా కింద రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అయిన మొత్తాలను రైతులు ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ పనులకువినియోగించాలని కోరారు. అలాగే కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఈ నెల 20(శుక్రవారం) లోగా రైతు భరోసా కై దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకుగాను బ్యాంకు పాస్ బుక్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను రైతు వేదికలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు భరోసా కై కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులనుండి వచ్చిన దరఖాస్తులను శుక్రవారం రాత్రి 8 గంటల లోపు ఆన్ లైన్ డేటాను పూర్తి చేయాలని, ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన మంత్రి పొంగులేటి

*భువనగిరి జిల్లా బ్యూరో*



భువనగిరి మండలంలోని బండ సోమవారం గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇంట్లో నిర్మాణం చేపడుతుండగా వాటిని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను పరిశీలించి, వారితో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇండ్లు వస్తున్నాయని అన్నారు. దురదగ తిన పూర్తిచేసిన లబ్ధిదారులకు నూతన వస్త్రాలు, వంట స్టవ్ గ్యాస్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వం భూభారతి ద్వారా రెవెన్యూ సదస్సులతో ప్రజలను చైతన్యం చేస్తూ, భూ సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి ఆకాంక్ష యాదవ్, జిల్లా అదరపు కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, స్థానిక మాజీ సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, ఫకీర్ కొండల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, పీసీసీ కార్యదర్శి తంగేళ్లపల్లి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలయంలో నిత్యారాధనలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్న ఈవో వెంకట్రావు. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 17,39,491.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నిడమనూరు, మేజర్‌న్యూస్ : రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిడమనూరు మండలంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ముప్పారం గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రానున్న తరాలకు మార్గదర్శిగా రాహుల్ గాంధీ నిలవనున్నారన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి గొప్ప నాయకులు ప్రధానమంత్రి అయితే భారతదేశ అభివృద్ధిలో శిఖరాగ్రాలకు చేరుతుందన్నారు. ముంగి శివ మారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలంపల్లి మైసయ్య, శ్రీను, నరసింహా, వెంకట్ రమణ, సైదయ్య, ప్రసాద్, శ్రీను, గంగాధర్, రవి, మల్లప, పరమేష్, శంకర్, శ్రీను, పాపయ్య, శ్రీను, చిన్న లింగయ్య, యాదయ్య, శంకర్, యాదగిరి, అశోక్,సైదయ్య, జానయ్య తుదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** నాగార్జునసాగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సాగర్





నియోజకవర్గం అధ్యక్షులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో హాలియా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హాలియా పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కేక్ కట్ చేసిన అనంతరం కుల గణనపై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రి వెళ్ళి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ హరి నాయక్, నకిరేకంటి సైదులు, అమరేందర్ రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ మధు, సందీప్ రెడ్డి, చందు, రాజు సూరి, బాలకృష్ణ, గుర్రంపోడు యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు త్రిపురారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండెబోయిన వేణు గౌడ్, నిడమనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంగరాల జానయ్య, సీనియర్ నాయకులు అన్నెపర్తి శివాజీ శర్మ,ఎస్సి సెల్ అధ్యక్షుడు రంజిత్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ మద్దాల భాను, విఘ్నేష్, రాకేష్ రెడ్డి, మహేష్, మల్లికంటి కోటేష్, షరుపుద్దీన్, యాదగిరి రెడ్డి, బిల్లకంటి మహేష్,పెరుమాళ్ల మహేష్, పవన్, అశోక్ పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఏఐసిసి అగ్ర నాయకుడు, ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా తిరుమలగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికి చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకోని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్,



పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సేవాదళ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**మిర్యాలగూడ టౌన్ :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, రేపటి దేశ భవిషత్తు యువ నాయకులు రాహుల్ గాంధీ 55వ జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో, గర్ల్స్ హైస్కూల్ బక్కెల్వాడ పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీశంకర్ నాయక్ విచ్చేసి విద్యార్థులకు బుక్స్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేసెంట్స్‌కి బ్రెడ్, ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మన దేశ భవిష్యతయిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నోట్ బుక్స్ బహుమతిగా అందించడం జరిగిందని అన్నారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరి తరుపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్




గాంధీ జన్మదినం పురస్కరించుకొని గురువారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ భాను, వైస్ ప్రెసిడెంట్ గణేష్,టౌన్ జనరల్ సెక్రటరీ సురేష్, మండల్ జనరల్ సెక్రటరీలు నవీన్, మహేష్, భాను, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు అరుణ్, యూత్ నాయకులు కుమార్, చేరాల మహేందర్, శ్రీకాంత్, ప్రశాంత్, సన్నీ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కోదాడ



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల.కోటేశ్వరరావు కౌన్సిలర్లతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస రావు, గంధం యాదగిరి, సైదానాయక్, రహీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, బాగ్దాద్, తేప్పని శ్రీను, పాశం శ్రీను, నజీర్, సూర్యనారాయణ, భాజాన్, ముస్తఫా, ధావల్, రజనీకాంత్, జనార్ధాన్, ఖాజా గౌడ్ పాల్గొన్నారు.

**మోత్కూర్ :**మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి,మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మందుల సురేష్,మహిళ మండల అధ్యక్షురాలు ముద్దం జయ శ్రీ, పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మైనార్టీ సెల్ నాయకుడు



ఎండీ అయాజ్, గుండు శ్రీను, సుంకిశాల అనిల్, బందెల రవి, పాలోజు శేఖరాచారి, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, ఎడ్ల భగవంత్, బత్తిని ధర్మయ్య, ఎర్రబెల్లి యాదయ్య, లెంకల వేణు, పోలినేని స్వామిరాయుడు,పల్లపు సమ్మయ్య, అన్నెపు నర్సింహా, కోమటి జనార్దన్, గొలుసుల దుర్గయ్య, గుండా రాములు, కూరెళ్ల ఉప్పలయ్య, మెంట నగేష్, ఉయ్యాల అంజయ్య, కళ్లెం నర్సింహా, కురిమేటి విక్రమ్, చల్ల యాదయ్య, రాచకొండ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** జూన్ 19న భావి భారత ప్రధాని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ



లోకసభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల పరిధిలోని మల్లేపల్లిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక కోన్నత పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేయటం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిపాలనలో భువనగిరి ఎంతో అభివృద్ధి చెందుతుందని భువనగిరి నియోజకవర్గంలో ప్రతి పాఠశాలకు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారు అని పిల్లలకు వివరించటం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ముందు ముందు ఇంకా పై చదువులు చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుంకోజు భాస్కర్, పాఠశాల చైర్మన్ సుంకోజు చంద్రమౌళి ఉపాధ్యాయులు కిరణ్, అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి బుగ్గ ఉదయ్, యూత్ మండల ఉపాధ్యక్షులు మత్స్యగిరి మండల యూత్ ప్రధాన కార్యదర్శి తోట సాయి,సోమేశ్, అరుణ్,దుర్గ, వినోద్, బిక్షపతి, భార్గవ్, రవి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు పార్లమెంటు





ప్రతిపక్షా నేత రాహుల్ గాంధీ 54 వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తి రాహుల్ గాంధీని ఎంపీగా ఎన్నో పదవులను చేసి నిరంబడరంగా ఉన్న ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఆయనను ప్రధానమంత్రిగా చూడాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అంతేకాకుండా భారత దేశంలో శాంతియుతంగా కులమత బేధాలు లేకుండా చేసే రాజకీయ నాయకులు రాహుల్ గాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్, నాయకులు కాసుల వెంకన్న గౌడ్, ఉలిపే మల్లేశం, చిలుకూరి సత్తిరెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, కొండూరు సాయి, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్, స్వామి, వెలిజాల రమేష్, ఆదిమూలం సోమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ పాఠశాలలో జాతీయ పఠన దినోత్సవం

## పాల్గొన్న బీసీ సంఘం నేతలు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నేడు జాతీయ పఠన దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో నేతాజీ హైస్కూల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పతి శ్రీనివాస్ విద్యార్థులతో జాతీయ పఠన దినోత్సవం పురస్కరించుకుని మాట్లాడుతూ పుస్తకాలతో స్నేహం పెంచుకోనీ, పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఒక పుస్తకం అనేది 100 సంవత్సరాలు అనుభవంతో సమానమని, నేటి యుగంలో పాఠ్య పుస్తకాలు క్షుణ్ణంగా చదివితేనే కాంపిటేటివ్ పరీక్షల్లో ఉత్తీర్ణులవుతారనీ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా బీసీ రాజ్యాధికార సమితి పట్టణ అధ్యక్షుడు చేగొండి మురళీ యాదవ్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, ఉపాధ్యాయులు రమావత్ భీమ్లా, నూరి బేగం, అలివేలు, ధరావత్ సునీత, దేవకి కళ్యాణి, జబీన్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఓ ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేయండి

## బిసి, ఎస్సీ, ఎస్టి, సంఘాల వినతి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో బస్సులను ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని మిర్యాలగూడ ఆర్‌టిఓకి బిసి, ఎస్సీ, ఎస్టి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడలో కొన్ని స్కూల్ బస్సులు ఫిట్నెస్‌కి అనుకూలంగా లేవని అలాగే కాలం చెల్లిపోయిన బస్సులను వినియోగిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అలాంటి బస్సులను తక్షణమే సీజ్ చేయాలని వారు అన్నారు. స్కూల్ బస్ ఫీజ్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ ఫిట్నెస్ లేని బస్సులను వినియోగిస్తున్నారని. ఆయన అన్నారు అలాగే బస్సు నడిపే డ్రైవర్లకు 60 సంవత్సరాలు పైబడి న వారిని డ్రైవర్లుగా కొనసాగించోద్దని వారు అన్నారు. అలాగే మద్యం తాగి బస్సులు నడిపే వారిపై అలాగే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులను తాళ్లపల్లి సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, పరంగి సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి, జిల్లా నాయకులు రవి నాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్, లక్ష్మణ్, రాము పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ విఫలం

## సిఐటీయు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిఐటి యు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణఅన్నారు గురువారం లింగాల గ్రామంలో సిపిఎం సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని గ్రామ కార్యదర్శి జానయ్యకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రణపంగ కృష్ణ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా గ్రామంలో వీధిలైట్లు లేక డ్రైనేజ్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న గాని నేటికీ సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు మిషన్ భగీరథ ద్వారా వస్తున్నటువంటి నీటిని లింగాల ఎస్సీ దళిత వాడకు అందించిన పాపాన పోలేదని తక్షణమే అధికారులు స్పందించి దళితవాడకు మిషన్ భగీరథ నీళ్ళు అందించాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా సీజన్ వ్యాధులు రాకుండా ముందస్తుగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజల్ని ఆదుకోవాలని అన్నారు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పేదలను గుర్తించి ఇవ్వడంలో పూర్తిగా విఫలమైంది ఇందిరమ్మ కమిటీ చెప్పినట్టుగ అధికారులు ఇవ్వడం ఎద్దూరంగా ఉందని ఉన్నారు. అధికారులు గ్రామస్థాయిలో వచ్చి సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లు గుర్తించి పేదలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఇండ్లు ఇంటి స్థలం లేని నిరుపేదల కోసం గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని ఉంది అట్టి స్థలం లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి రణపంగ బుచ్చి రాములు .ఎస్.కె అబ్రూ. లొడంగి మధు మామిడి బిక్షం. సైదులు. .జయమ్మ . సైదమ్మ. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా

# కాంపాటి రంజిత్ కుమార్

రాజపేట, మేజర్‌న్యూస్ : చిలుకూరు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాల్లోని నూతన గ్రామ శాఖలు నిర్మాణంలోని భాగంగా బుధవారం చిలుకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నూతన గ్రామ కమిటీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పంగు సూరిబాబు మాదిగ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన గ్రామ అధ్యక్షులు కాంపాటి రంజిత్ కుమార్ మాదిగ ముదిగొండ బాలు మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నికైన కంపాటి రంజిత్ కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం శ్రీ మన్య శ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యమై జాతి హక్కులకై త్వరలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహించే జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు చిలుకూరు మండల ఇంచార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చిలుకూరు మండలం కో ఇన్చార్జి ఏపూరి సత్యరాజు మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు సిద్దెల శ్రీను మాదిగ ఎం జె ఎఫ్ ఉపాధ్యక్షులు మల్లెపంగు ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకట్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు (వార్తా )విలేకరి కాంపాటి గురవయ్య మాదిగ సీనియర్ నాయకులు మల్లెపంగు పెద్ద చిరంజీవి(సూర్య విలేకరి) మాదిగ కందుకూరి వెంకటేశ్వర్లు మాదిగ బోయిల్లా పాపయ్య మాదిగ కందుకూరు వీరయ్య మాదిగ మాతంగి వీరస్వామి మాదిగ కందుకూరి నాగేష్ మాదిగ కందుకూరి శీను మాదిగ మల్లెపంగు చిన్న చిరంజీవి మాదిగ అమరారపు ఎల్లయ్య మాదిగ మల్లెపంగు వీరయ్య మాదిగ మల్లెపంగు పిచ్చయ్య మాదిగ నూక పంగు జనార్ధన్ మాదిగ నేల మర్రి యాదగిరి మాదిగ గజ్జి ప్రశాంత్ మాదిగ నూక పంగు మణికంఠ మాదిగ వడ్డేపల్లి వీరబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు కుర్చీలు బహుకరించిన ప్రవీణ్ రెడ్డి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలకు నారాయణగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్ రెడ్డి పాఠశాలకు 5000 రూపాయల విలువైన కుర్చీలు బహూకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు సహకారం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు నారాయణ ప్రవీణ్ రెడ్డిని శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్ సింగ్, మల్లారెడ్డి, రమేష్, అంగన్వాడి టీచర్ వనజ, నక్క సందీప్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు...

# డయోరియా నివారణకు సూచనలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : వర్షాకాలం ప్రారంభమైనందున నీళ్ల విరోచనాలతో కూడిన వ్యాధి డయోరియా ప్రబలుతుందని దానిపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి అధికారు ల సమావేశంలో డాక్టర్ స్రవంతి పలు సూచనలు ఇచ్చారు .పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు ఈ వ్యాధి వస్తుందని అన్నారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో తల్లులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలలో కలిగే అతిసార వ్యాధిని నియంత్రించడం ద్వారా శిశు మరణాలను తగ్గించటముకోసం ఈ నెల 16 వ తేదీ నుండి జూలై 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఆశాలు ప్రతి గృహాన్ని సందర్శించి 5 సంవత్సరాలలోపు పిల్లల అతిసార వ్యాధికి గురైనట్లుగా గుర్తిస్తే వారికి వెంటనే ఇంటివద్దే జింక్ మాత్రలు, ఓఆర్ఎస్ ద్రావణంతో చికిత్స చేస్తారని ఇంకా అవసరమైతే వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ తాసిల్దార్ ధరావత్ లాలు నాయక్, ఎంపీడీఓ జన్జనాల వెంకటేశ్వరరావు, యమ్ ఈ ఓ నకిరేకంటి రవి ,ఏ ఓ బాణావత్ అనిల్ కుమార్, ఏ పి ఓ రవి, ఏపిఎం అజయ్ నాయక్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అనీషా, హెచ్ పి హెచ్ ఎన్ఓ శశిరేఖ , హెచ్ ఈ ఓ లు చంద్రశేఖర్ రాజు , శ్రీనివాసులు , ఎం పి హెచ్ ఎస్ లు సైదమ్మ, వీరమ్మ , ఆశా వర్కర్స్ వెంకటరమణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

## ఎంఈవో సుంకోజుభాస్కర్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మొగిలిపాక గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి దాదాపు 50 మంది పాల్గొన్నారు ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా 35 మంది విద్యార్థులు పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతిలో చేరడం జరిగింది గత సంవత్సరము ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయులు ఏ కృష్ణమూర్తి నిరంతరము తల్లిదండ్రులతో గ్రామ పెద్దలతో కలుస్తూ విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేయడం జరిగింది అందుకు ఫలితంగా ఈ విద్యా సంవత్సరంలో 35 మంది నూతనంగా పాఠశాలలో చేరడం జరిగింది ఈ సమావేశంలో మండల విద్యాధికారి భాస్కర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం పాండు పాల్గొన్నారు గతంలో అనేక పర్యాయాలు గ్రామంలో ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి పర్యటించి తల్లిదండ్రులను కలవడం జరిగింది. దాన్ని ఫలితంగానే ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో చేరినారు.

# శరవేగంగా గ్రామపంచాయతీ షూటింగ్

## మండల కేంద్రంలో రెండవ షెడ్యూల్ చిత్రీకరణ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : సురిగి శరణ్ వెంకట్ గౌడ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న గ్రామపంచాయతీ సినిమా షూటింగ్ మండల కేంద్రంలో శరవేగంగా సాగుతుంది. శ్రీకర స్టూడియో పతాకంపై చిలకపాటి ప్రియతమ్ నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన రెండవ షెడ్యూల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో హీరో మహావీర్, హీరోయిన్ దివిజ ప్రభాకర్, కో- యాక్టర్ ప్రశాంత్ , మంజులపై డైరెక్టర్ వెంకట్ కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జరిగే కథాంశంతో ప్రస్తుతం గ్రామాలలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని సినిమా ఉంటుందని డైరెక్టర్ వెంకట్ విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. రెండో షెడ్యూల్ కి సంబంధించిన కీలకమైన సన్నివేశాలు వెంకేపల్లి పరిసర ప్రాంతాల్లో మరికొన్ని రోజులు సినిమా చిత్రీకరణ జరుగుతుందని ఆయన తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, డిఓపి శ్యామల భాస్కర్, సీనియర్ యాక్ట్రెస్ మలయాజా ప్రభాకర్, మాధగోని మహేష్ తదితరులు ఉన్నారు.

చిలుకూరు గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా

# కాంపాటి రంజిత్ కుమార్ ఏకగ్రీవం

రాజపేట, మేజర్‌న్యూస్ : చిలుకూరు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాల్లోని నూతన గ్రామ శాఖలు నిర్మాణంలోని భాగంగా బుధవారం చిలుకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నూతన గ్రామ కమిటీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పంగు సూరిబాబు మాదిగ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన గ్రామ అధ్యక్షులు కాంపాటి రంజిత్ కుమార్ మాదిగ ముదిగొండ బాలు మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నికైన కంపాటి రంజిత్ కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం శ్రీ మన్య శ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యమై జాతి హక్కులకై త్వరలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహించే జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు చిలుకూరు మండల ఇంచార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చిలుకూరు మండలం కో ఇన్చార్జి ఏపూరి సత్యరాజు మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు సిద్దెల శ్రీను మాదిగ ఎం జె ఎఫ్ ఉపాధ్యక్షులు మల్లెపంగు ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకట్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు (వార్తా )విలేకరి కాంపాటి గురవయ్య మాదిగ సీనియర్ నాయకులు మల్లెపంగు పెద్ద చిరంజీవి( సూర్య విలేకరి ) మాదిగ కందుకూరి వెంకటేశ్వర్లు మాదిగ బోయిల్లా పాపయ్య మాదిగ కందుకూరు వీరయ్య మాదిగ మాతంగి వీరస్వామి మాదిగ కందుకూరి నాగేష్ మాదిగ కందుకూరి శీను మాదిగ మల్లెపంగు చిన్న చిరంజీవి మాదిగ అమరారపు ఎల్లయ్య మాదిగ మల్లెపంగు వీరయ్య మాదిగ మల్లెపంగు పిచ్చయ్య మాదిగ నూక పంగు జనార్ధన్ మాదిగ నేల మర్రి యాదగిరి మాదిగ గజ్జి ప్రశాంత్ మాదిగ నూక పంగు మణికంఠ మాదిగ వడ్డేపల్లి వీరబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మండల టిడిపి అధ్యక్షుడిగా మచ్చ నరసింహ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండల టిడిపి నూతన అధ్యక్షుడిగా మత్స్య నరసింహ గౌడ్ ఎన్నికైనట్లు టిడిపి ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాల్నర్సయ్య ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బుధ గురువారాల్లో ఆ పార్టీ మండల పట్టణ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రేగు బాల నరసయ్య మాట్లాడుతూ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కల్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులుగా చిత్తార్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ముఖ్యర్ల శ్రీశైలం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు. ఈ ఎన్నికలకు నియోజకవర్గ ఇన్చార్జి కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్యతో పాటు పరిశీలకులు జే కుమార్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన గెరుట మండల ఏరుట పట్టణ కార్యవర్గం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ చేస్తున్న కార్యక్రమాలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దాదాపుగా అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమీక్షా సమావేశము

## భక్తుల సౌకర్యార్ధము చేపట్టవలసిన పనులను ఆలస్యము చేయకుండా వేగవంతం చేయాలి

### ఈవో ఎస్.వెంకట్రావ్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : గురువారము ఉదయము ఎస్.వెంకట్రావ్ ఐ.ఎ.ఎస్ కార్యనిర్వహణాధికారి ప్రధానార్చకులు, శాఖాధిపతులు, ఇంజనీరింగ్ అధికారులు భద్రతా అధికారులచే సమీక్షా సమావేశము ఏర్పాటు చేసినారు. భక్తుల సౌకర్యార్ధము చేపట్టవలసిన పనులను ఆలస్యము చేయకుండా వేగవంతముగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావలసినదిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించియున్నారు. దేవస్థానమునకు విచ్చేయు భక్తులలో మరింత భక్తిభావము పెంపొందే దిశగా శ్లోకములను వాటి అర్థములను వివరిస్తూ పరిసర ప్రాంతములలో బోర్డ్స్, పెయింటింగ్ ఏర్పాటు చేయుటకు ఆదేశించియున్నారు. శ్రీ స్వామి వారి దర్శనార్థము విచ్చేయు భక్తులందరకు ఆలయము నందు స్థలము ఎంపిక చేసి అభిషేక జల సంప్రోక్షణ, హారతి ఏర్పాటు చేయుటకు వెంటనే చర్యలు చేపట్టవలసినదిగా ప్రధానార్చకులు, ఆలయ అధికారులను ఆదేశించియున్నారు. అదే విధముగా అంతరాలయములో వెళ్ళు భక్తులు సరియైన రీతిలో సాంప్రదాయ దుస్తులు దరించిన వారిని మాత్రమే అంతరాలయములోనికి అనుమతించవల్సినదిగా సూచించారు. దేవస్థాన భద్రతకు సంబందించి పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి అంకిత భావముతో విధులు నిర్వర్తించవల్సినదిగా ఎస్.పి.ఎఫ్ సిబ్బందికి పలు సూచనలు జారీ చేసియున్నారు. శ్రీ స్వామి వారిని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయుచున్నందున ముఖ్యముగా శని, ఆది వారములలో భక్తుల రద్దీ సుమారు 65,000 నుండి లక్షకు పైగా రద్దీ ఉంటున్నందున అందునా దర్మదర్శనము ద్వారా శ్రీ స్వామి వారిని దర్శించు వారే అధికముగా యుంటున్నందున సాధారణ భక్తులందరకు త్వరితగతిన దర్శన సదుపాయము కల్పించుటకు, భక్తులందరకు ఎటువంటి అసౌకర్యములు తలెత్తకుండా శ్రీ స్వామి వారి దర్శనములు కల్పించుటకు గానూ ప్రతి శని, ఆది వారములలో ప్రోటోకాల్ దర్శనములను కేవలము ప్రోటోకాల్ పరిధిలోకి విచ్చేయు ప్రముఖులు స్వయముగా విచ్చేసిన వారికి మాత్రమే ప్రోటోకాల్ దర్శనమును కల్పించబడును. తిరుమల. తిరుపతి దేవస్థానము తరహాలో ప్రోటోకాల్ దర్శనము వారందరూ టికెట్ తప్పనిసరి అని పేర్కొనినారు. కావున భక్తులు, ప్రముఖులు ఇట్టి విషయములో సహకరించి భక్తులందరకు సరియైన దర్శనములు కల్పించుటకు దేవస్థానమునకు తోడ్పాటు నందించవలసినదిగా కోరడమైనది.

# పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు పంపిణీ

### - కమిషనర్ రామలింగం

**భువనగిరి జిల్లా బ్యూరో**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 18వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి వార్డుల యందు ఉన్నటువంటి మురికి కాలువ యందు (డీసిల్టేషన్ ఆఫ్ ట్రైన్స్) కాల్వల యొక్క పూడిక తీత పనులను చేయించడం జరిగింది మరియు వార్డు నెం. 4, 6, 7, 17, 19లలో ప్రతి ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్త లను వేరు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పారిశుద్ధ్య విభాగం యందు పనిచేయుచున్న పారిశుధ్య కార్మికులకు నేడు కొబ్బరినూనె మరియు సబ్బులు అందరికీ కమిషనర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఇటి కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, అధికారులు, సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి అభివృద్ధే ధ్యేయంగా కృషి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. గురువారం తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీకి 55వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 2029 సంవత్సరానికి కాబోయే భారతదేశ ప్రధాని రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఏబిసిడి వర్గీకరణ, కులగణన చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 500 రూపాయల బోనస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, హాస్టల్లో నిరుపేదలకు మెస్ ఛార్జీలు పెంచడం, ఇలాంటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు 5 ఎకరాల ఉన్న వారికి రైతులకు రైతు బంధు పడిందని తొమ్మిది రోజుల్లో 9000 కోట్లతో రైతుబంధు రైతుల ఖాతాలో జమ అవుతుందని అన్నారు. రైతుబంధు అమలు చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు తుంగతుర్తి నియోజకవర్గ రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారాలతో అభివృద్ధి చేస్తానని అన్నారు. టిఆర్ఎస్‌ని బిఆర్ఎస్‌గా మార్చడంతో వారి పతనానికి నాంది పలికిందని అన్నారు. ఫోన్ టాపింగ్, ఈ కార్ రేస్, కాళేశ్వరం వాటిపై విచారణ జరుగుతుందని కెసిఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయమని అన్నారు. దళిత ఎమ్మెల్యేలలో ఒక దళిత ఎమ్మెల్యేను మంత్రిగా చేసుకున్నామని అందుకు తన వంతు పాత్ర పోషించానని దానికి సహకరించిన సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తుంగతుర్తి గడ్డ పోరుగడ్డ అని తుంగతుర్తిలో ఉద్యమ నాయకుడు ఎమ్మెల్యేగా ఉన్నాడని అన్నారు. 52 వేల మెజార్టీతో గెలిచి తుంగతుర్తి నియోజకవర్గ చరిత్రలో నిలబడిందని అన్నారు. అందుకు సహకరించిన తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, వివిధ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ ఉద్యోగులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం తగదు

### మారం జగదీష్, గజ్వేల్ రమేష్ బాబు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : దేవాలయ ఉద్యోగులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం తగదని టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీష్ రాష్ట్ర దేవాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబులు అన్నారు. గురువారంలో రాష్ట్రంలో పెద్ద దేవాలయాలు అయిన యాదగిరిగుట్ట వేములవాడ, భద్రాచలం, కొండగట్టు, బాసర, కొమురవెల్లి, దేవాలయాలకు చెందిన ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ దేవాలయాలలో మతపరమైన అర్చక ఇతర సిబ్బందిని ఉన్నతాధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇది తగదని అన్నారు. దేవాలయాల ఉద్యమాలను కూడా టీఎన్జీవో ఉద్యోగులుగా అక్కున చేర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. దేవాలయాల ఉద్యోగుల బదిలీలను తక్షణమే నిలిపివేసి వారిని మాతృ సంస్థలకు పంపించాలని అన్నారు.ఆయా దేవాలయాలలో 30% స్లాబ్ను ఎత్తివేయాలని ఎస్టాబ్లిష్మెంట్ చార్జీలు తీసేయాలని అన్నారు. అదేవిధంగా 261 888 జీవోలను సవరించాలని అన్నారు. ప్రధాన దేవాలయాల వారికి కూడా చిన్న దేవాలయాల వారికి వచ్చే విధంగా బెనిఫిట్స్ లేవని తక్షణమే హెల్త్ కార్డ్స్ ఇతర అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలని అన్నారు. గ్రాట్యూటీ మెడికల్ కార్డులు తదితరవి పెద్ద దేవాలయాల వారికి కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అందించాలని అన్నారు. అదేవిధంగా ఉన్నతాధికారులు కొందరు దేవాలయాల ఉద్యోగులను విభజించు పాలించారని ధోనితో వ్యవహరిస్తున్నారని ఇది తగదని అన్నారు. దేవాలయాలలో జరిగే బదిలీలు రాజకీయ బదిలీలనని వాటిని తక్షణమే నిలిపివేయాలని కోరారు. దేవాలయాల ఉద్యోగుల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడుతామని అవసరమైతే మరోసారి ముఖ్యమంత్రి కలిసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆరు దేవాలయాలలో ఉన్న సమస్యలపై ఉద్యోగులు రాష్ట్ర నాయకులకు వినతిపత్రం ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ వీరి కార్యవర్గం, టిఎన్జీవో, వీరితోపాటు వేములవాడ అధ్యక్షులు కూరగాయల శీను భద్రాచలం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బాసర నుంచి సుదర్శన్ గౌడ్ కొండగట్టు నుండి చందు కొమురవెల్లి అధ్యక్షులు మల్లికార్జున శర్మ యాదగిరిగుట్ట నుండి జె. క్రిష్ణ దయానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ నాయకులు మందడి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గము ప్రమాణ స్వీకారం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గము గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని వివేరా హెూటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మోత్కూరు మండలం నుండి అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బుక్కా చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా బత్తుల అవిలయ్య, మేడబోయిన యాదగిరి ఎన్నిక కాగా వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రాంతం వారు జిల్లా అసోసియేషన్ కు ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు.

సూర్య



# మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపేట

**- మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం**

**- మహిళల కళ్ళలో చిరునవ్వులు లబ్ధిదారులకు ఆప్యాయతగా పలకరింపులు**

**- మంత్రి గిఫ్ట్‌లతో సంతృప్తి వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**






తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాధ్యమవుతుందని, ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వంగా నిరూపిస్తామని, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల మంజూరి ఉత్తర్వుల పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సభ అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 227 మంది లబ్ధిదారులకు ప్రొజెటింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాటల మాంత్రికుడు గత సీఎం కేసీఆర్ వాసాలమర్రిని దత్తత తీసుకొని ఆగం చేశారని అన్నారు. ఈనెల ఆరవ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆలేరు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకురావడంతో గత ప్రభుత్వంలో మాజీ సీఎం వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆగం చేశారని, ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరడంతో గ్రామంలో ఉన్న లబ్ధిదారులందరికీ, పేదవారికి చిరకాల కోరిక తీర్చడానికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి కల నెరవేర్చడం జరిగిందని అన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన స్కూల్ భవనాలను సిసి రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు. ఎంతమంది అర్హులున్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని అన్నారు. ఆనాటి సీఎం మోసం చేసిన విషయం అందరికీ తెలుసని వాసాలమర్రి దత్తత తీసుకొని గ్రామాన్ని రోల్ మోడల్‌గా చేస్తానని అదేవిధంగా రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేస్తానని అన్నారని గ్రామాన్ని అభివృద్ధి చేయనోడు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మను చూపించి ఓట్లు వేయించుకొని పేదవాడి కలను బొమ్మలకే పరిమితం చేశారని అన్నారు. చివరికి ఒక చిన్న గ్రామానికి కూడా ఒక ఇల్లు కట్టించలేక పోయాడని అన్నారు .ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6500 కోట్లు అసలు, మిత్తి కడుతున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం, 500కే సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకం, పేదవాడికి సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదింటి విద్యార్థులకు 40% మిస్ చార్జీలు, 200 శాతం కాస్మటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. తెలంగాణలో 22,500 కోట్లతో మొదటి విడత నిధులను మంజూరు చేసి 20 లక్షల ఇళ్లను కట్టడమే లక్ష్యమని అన్నారు. 400 నుండి 600 చదరపు గజాల్లో నిర్మించుకోవాలని నాలుగు విడతల్లో ఐదు లక్షల రూపాయలను అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న పేదోడి ఇంటికలను సహకారం చేయాలని ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ధరణి తీసుకువచ్చి రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఆగం చేసిందని ప్రజలు ఆగం కావద్దని భూభారతి చట్టంతో అందరికీ పూర్తి భద్రత, న్యాయం 2025 చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని ఇది ఒక అద్భుతమైన చట్టమని మీ సమస్యలను మీ గ్రామానికి వచ్చి పరిష్కరించే చట్టం చుట్టం లాంటిదని అన్నారు. పలు మండలాల్లో, జిల్లాల్లో 1000 మందికి పైగా సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఇంది రమ్మ ప్రభుత్వం పేదోడికి అండగా, భరోసాగా, పక్షపా తి ధోరణితో అన్ని విధాలుగా పాలన చేస్తున్నామని అన్నారు. చెప్పిన మాటలను ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వం తప్పులను ఒప్పులుగా సోషల్ మీడియా వాడుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అన్యాయం చేశారని అన్నారు. అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు : ప్రభుత్వ విప్**

గత ప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక్క పేదవాడికి ఒక్క ఇల్లు నిర్మించలేదని, ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు తెలియడంతో పాటు శవాల మీద పేలాలు చేరుకునే రాజకీ యం చేశారని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. వాసాలమర్రిలో ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామానికి కేసీఆర్ చేసిన గాయానికి సీఎం రేవంత్ రెడ్డి మందు పెడుతున్నారని అన్నారు. వాసాలమర్రిని బంగారు వాసాలమర్రిగా చేస్తానని బంగాళాఖాతంలో పడేశారని అన్నారు. మూఢనమ్మకాల పిచ్చోడు చేసిన పనికి గ్రామమంతా బలైపోయిందని అన్నారు. గ్రామంలో అభివృద్ధితో పాటు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండను ఇస్తామని అన్నారు. ఈరోజు లబ్ధిదారులకు ఉత్తర్వుల పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని, నాలుగు నెలల్లో ఇండ్లను పూర్తి చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల మందికి ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుం దని, అందులో 3500 ఇండ్లను ఆలేరు నియోజకవర్గం కేటాయించడం జరిగిం దని అన్నారు. వాసాలమర్రి గ్రామానికి 227 ఇండ్లను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను అందరిని గత ముఖ్యమంత్రి ఆగం చేశాడని గ్రామంలో స్కూలు, ఇండ్లను కూలగొట్టి ఫామ్ హౌస్కే పరిమితమైనాడని అన్నారు. యాదగిరిగుట్టలో రోడ్డు బాధితులకు, ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఉపాధి కల్పించలేకపోయారని అన్నారు. గత ప్రభుత్వంలో వాసాల మరిలో 450 ఏళ్లకు పత్రాలు ఇచ్చారు కానీ ఒక్క ఇల్లు కూడా నిర్మించలే దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులు తెస్తే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. గంధమల్ల గ్రామంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఐదు సంవత్సరాల్లో ఏ ఊర్లో ఇల్లు లేని వాళ్లు ఉండొద్దని ఇందిరమ్మ పాలన లక్ష్యమని అన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ, చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రభు త్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ పాలన వాసాలమర్రి గ్రామమే నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కాని చేతల ప్రభుత్వం కాదని అన్నారు. రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులను సంప్రదించాలని అన్నారు. పది ఏళ్లలో చేయని అభివృద్ధిని 18 నెలల్లో చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక అసూయ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం

### - కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి జిల్లా బ్యూరో**

భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం భువనగిరి మండలంలోని చీమలకొండూరు గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సులో పాల్గొని జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సులో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. భూ భారతి చట్టంలో రైతుల సమస్యలు తప్పనిసరిగా పరిస్కారం అవుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ నియోజకవర్గ అధ్యక్షునిగి లింగయ్య




హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడిగా గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన పిల్లుట్ల లింగయ్యను నియమిస్తూ జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాలను ఏకం చేసి వారిని రాజకీయంగా ఎదుగుదలకు ప్రోత్సహించి నియోజకవర్గంలోని ప్రతి గ్రామ గ్రామాన మండల స్థాయిలో ఎన్నికల్లో పోటీ చేసేలా సిద్ధం చేయాలని,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారం దక్కేలా కృషి చేయాన్నారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ అధ్యక్షులు అవ్వారి మల్లిఖార్జున్, జాతీయ ఉపాధ్యక్షులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తపాలా శాఖ సామాజిక అభివృద్ధి, అవగాహన

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : తపాలా కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పలు రకాల లాభదాయక పొదుపు సేవింగ్స్ పథకాలు, ఇన్సూరెన్స్ పథకాలు ప్రవేశపెట్టి నదని వీటిని గ్రామీణ ప్రజలు వాటిని సద్వినియోగ పరచుకోవాలని నల్గొండ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.రమేష్ కోరారు. గురువారం గుర్రంపోడ్ పట్టణంలో నిర్వహించిన తపాలా శాఖ సామాజిక అభివృద్ధి అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ అధిక వడ్డీని, లాభాలతో కూడిన పోస్టాఫీసు పొదుపు పథకాలు, ఇన్సూరెన్స్ పథకాలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని లబ్ది పొంద వచ్చని మరియు ఈ పథకాలను సద్వినియోగ పరచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు సబ్ పోస్ట్ మాస్టర్ అంకులయ్య, మెయిల్ ఓవర్ సీర్స్ శ్రీకాంత్, పోస్టల్ సిబ్బంది, బ్రాంచి పోస్ట్ మాస్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

## – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### – పలివెలలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సుడిగాలి పర్యటన

మునుగోడు, మేజర్‌న్యూస్ : పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం అని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం మండలంలోని పలివెల గ్రామంలో గల్లి గల్లి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గృహాలపై ఉన్న విద్యుత్ తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్లు, వివిధ గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లు పరిశీలించారు.అనంతరం గ్రామంలో వున్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు,మౌలిక వసతులు ఏలా ఉన్నాయంటూ అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రభుత్వమే చేయాలంటే కుదరదు అని సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి పాటుపడాలనీ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లులు ఇప్పించే బాధ్యత నాదని, మొదటి విడతగా కొందరికి వచ్చాయి రెండో విడతలో ఇంకొందరికి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుంటున్న విద్యార్థులకు తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రోత్సహించి మెమెంటోలు అందజేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో కొత్తగా ఎంతమంది అర్హులకు పింఛన్లు రావాలి, ఎంతమంది ప్రస్తుతం పింఛన్ తీసుకుంటున్నారని, ఇంకా ఎంత మందికి అవసరం ఉన్నాయి జాబితాను సిద్ధం చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలించిన తర్వాత పరిస్థితులు ఏరకంగా ఉన్నాయని గ్రామ మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న,నడింపల్లి యాదగిరి, సీనియర్ నాయకులు చెరుకు పల్లి వెంకన్న, అనగంటి కృష్ణ,చెరుకు బిక్షం, ఎంపీడీవో మేకల విజయభాస్కర్, ఎంపీవో కే.స్వరూప రాణి విద్యుత్ ఏఈలు సురేష్,గ్రామ కార్యదర్శి మానస, యువజన కాంగ్రెస్ నాయకులు జాల మణి, దుబ్బ ప్రభాకర్, ఎల్లేష్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గం మొత్తం క్లీన్ స్వీప్ చేద్దాం

### – ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గం మొత్తం క్లీన్ స్వీప్ చేద్దాం అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నాంపల్లి మండల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనసా వాచా కర్మణా అందరం ఒక్కటై ముందుకెళ్దాం అన్నారు. రాజకీయ వ్యభిచారం చేయకుండా విలువలతో కూడిన రాజకీయం చేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మన కళ్ళ ముందు రెండే రెండు లక్ష్యాలు కనిపిస్తున్నాయని ఒకటి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో సత్తా చాటడం, మరొకటి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం అందరం ఏకతాటిపై కొచ్చి అభివృద్ధి చేసుకోవడమన్నారు. దేశం మొత్తం మునుగోడు వైపు చూసే విధంగా మునుగోడు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో నాంపల్లి మండలంలోని ముఖ్య నాయకులతో పాటు అన్ని గ్రామాల కార్యకర్తలు హాజరయ్యారు.

## ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడం హర్షణీయం

### గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : వ్యవసాయదారులకు ఆర్థికపరమైన సమస్యలు లేకుండా పంటలు సాగు చేసే విధంగా ప్రజా పాలన ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయడం హర్షణీయమని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట సేద్యానికి ఆర్థిక సాయం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,వ్యవసాయ శాఖ అధికారులకు రైతాంగ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గతంలో రైతంగానికి ఇచ్చిన హామీ ప్రకారంగా రెండు లక్షల రుణమాఫీని చేసి రైతంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## మోది సుపరిపాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది

### రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి కోమటి వీరేశం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మోది సుపరిపాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అని రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి కోమటి వీరేశం అన్నారు.గురువారం మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల మండల కేంద్రంలో మహారాజుల (హరిజన వాడ) కాలనీలో బిజెపి మండల అధ్యక్షులు రావుల యల్లప్ప ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో 11 సంవత్సరాల పరిపాలనలో భారత దేశం అభివృద్ధి,సంక్షేమ పథకాలు గురించి వివరించారు.భారత దేశాన్ని ఆర్థిక వ్యవస్థలో నాల్గవ స్థానంలో నిలిపాడని త్వరలో రెండవ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నం దుకు ధన్యవాదాలు తెలిపారు.చట్ట సభలలో మహిళలకు 33 శాతం కల్పించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరుగుతున్న పట్టించుకోవడం లేదనీ విమర్శించారు. ఆరు గ్యారంటీలు అని చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దివాళా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేసే దాకా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు,శక్తి కేంద్ర ఇంచార్జులు,బూత్ అధ్యక్షులు,గ్రామ ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ బాలురు వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బీసీ బాలురు వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ ఏ.సతీష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే 3 నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రవేశం కలదన్నారు.వసతి గృహంలో చేరిన విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఉచిత నోట్ బుక్స్, బెడ్ షీట్స్, కార్పెట్స్ ఇవ్వబడును అన్నారు.4 జతల డ్రెస్సులతో పాటు ప్రతి నెల 200 సబ్బుల బిల్లులు ఇవ్వబడునని తెలిపారు.ప్రవేశం పొందే విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు జిరాక్స్,స్కూల్ బోనఫైడ్, ఎకౌంటు పాస్ బుక్ జిరాక్స్ కాపీ పాస్ ఫొటో సైజు ఫోటోలను జతచేసి దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9154868881ను సంప్రదించాలని కోరారు.

## ఆపదలో ఉన్న పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందనీ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన అయితగోని మమత ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమెకు అందేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మండల నాయకులు మందుల బీరప్ప,గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగ స్వామీ తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని పాముకుంట ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన జన్నేపల్లి చంద్రారెడ్డి కంప్యూటరును బహుకరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ చందా రమేష్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక విద్యను అందించేందుకు విద్యార్థుల ప్రయోజనం కోసం దాత చంద్రారెడ్డి కంప్యూటర్ ను అందజేయడం గొప్ప విషయం అన్నారు. అనంతరం వారిని అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరేష్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు హెచ్ఎం మాలతి, ఉపాధ్యాయులు ధనలక్ష్మీ,బాలరాజు గ్రామ పెద్దలు బాలస్వామి, కాకల్ల నవీన్, కుమార స్వామి, గణేష్,అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్, డ్రగ్గిస్ట్ జిల్లా గౌరవ సలహాదారులుగా నంగునూరు కృష్ణ

రాజపేట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మూడవ టర్మ్ సమావేశం భువనగిరి న్యూ వివేరా హోటల్లో గురువారం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ సలహాదారులుగా మరియు ఈసీ మెంబర్గా రాజపేట మండల కేంద్రానికి చెందిన నంగునూరు కృష్ణమూర్తిని,నంగునూరు సోమయ్యను నియమించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులుచే జిల్లా అధ్యక్షుడు ధనుంజయ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ధనుంజయ మాట్లాడుతూ. రాబోయే మూడు సంవత్సరాల్లో నూతన భవనం ఏర్పాటు చేసుకునేందుకుదాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. అధ్యక్షుడు కోరగానే తమ తమ వంతుగా దాతలు సహాయం ప్రకటించారు, ఇందుకు ధనుంజయ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్, సూర్యాపేట ఇన్స్పెక్టర్, మిర్యాలగూడ డ్రగ్ ఇన్స్పెక్టర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అద్భుత సాధనమే యోగా



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : యోగా శారీరక,మానసిక,ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ఉపయోగించే ఒక ప్రాచీన సాధనమని ఆయుష్ యోగ శిక్షకులు రామాంజిరెడ్డి,ఎం.రామారావులు అన్నారు. గురువారం మండలంలోని లింగగిరి పిహెచ్‌సి సిబ్బంది,ఆశా కార్యకర్తలకు యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. ధ్యానం,యోగ,మానసిక ఒత్తిడి తగ్గించడంతో ,బలాన్ని పెంచడంలో నిద్రను మెరుగుపర్చడంలో ఏకాగ్రతను పెంచడంలో సహాయపడుతుందని, యోగా,రక్తపోటు,కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంచడమే కాక శ్వాసకోశ,ఆరోగ్య శరీర సమతుల్యతను మెరుగు పరుస్తుందన్నారు.కార్యక్రమంలో మండల వైద్యా,దికారి వేణుగోపాల్‌నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి నూర్జహాన్,ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.